క్లుప్తంగా

ఘనంగా చండీ హోమం



విలసవిల్లిలో రామమందిరం వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు

ఉప్పలగుప్తం: మండలంలోని విలసవిల్లి రామ మందిరంలో జరుగుతున్న నవగ్రహ నక్షత్ర పూర్వక మహా సౌరయాగంలో ఎనిమిదో రోజు చండీ హోమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ముస్నంగి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శనివారం ఋత్విక బృందం కృత్తిక నక్షత్ర జాతకులచే మేడి చెట్టుకు పూజలు చేయించారు. దీంట్లో భాగంగా గోపూజ, ఆదిత్య పఠనం, త్రిచపూజ నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జిప్‌మెర్ ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు

యానాం: పట్టణంలో రూ.48.85 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన జిప్‌మెర్ మల్టీ స్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్ ఆసుపత్రిని ఈ నెల 25న ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్‌లోని ఎయిమ్స్ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే జిప్‌మెర్ ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయించాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు ప్రధాన వైద్యాధికారి దిలీప్‌మౌర్య లేఖ రాశారు. ఆర్‌ఏఓ మునిస్వామి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో ప్రారంభోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు.

నూతన ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ



ఎస్‌ఐ మురుగునాథంను సత్కరిస్తున్న పోలీసులు

యానాం: పట్టణ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్‌ఐగా మురుగునాథం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది సాదర స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మురుగునాథం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు, ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐ పువ్వల వీరభద్రస్వామి, ఎస్‌ఐ పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తాళ్లరేవు: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తాళ్లరేవు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన యోగా పోటీల్లో బాలభారతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ పితాని బాలవెంకట రమణ తెలిపారు. యోగా మాస్టారు ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో సూర్య నమస్కారాల విభాగంలో 40 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను శనివారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. స్కూల్ హెచ్‌ఎం ఊడా సత్యశ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలనాపరమైన అనుమతుల మంజూరు

యానాం: ఎంపీ, ఎల్‌ఏడీ నిధులు రూ.19.80 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పాలనాపరమైన అనుమతులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కనకాలపేట ధనలక్ష్మీ కాలనీకి రహదారి నిర్మాణానికి గాను సింగిల్ టెండర్ కావడంతో గత కొన్నేళ్లుగా ఆమోదం లభించలేదన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో చర్చలు జరిపి ఆ పనులకు ఆమోదం తెలపాలని తాను కోరడంతో పాలనాపరమైన అనుమతులు లభించాయన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. దశలవారీగా నియోజకవర్గ పరిధిలో అన్ని కాలనీలకు రహదారి సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తున్నానన్నారు.

జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

ముమ్మిడివరం: తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ స్థానిక సమైక్యాంధ్ర శిబిరంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శనివారం ముమ్మిడివరంలో ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించారు. 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో వివిధ సంఘాల నేతలు రెడ్డి వీరాస్వామి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వలంటీర్లు దేశానికే ఆదర్శం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- గొల్లవిల్లిలో వలంటీర్లకు అభినందన సభ

ఉప్పలగుప్తం: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నియమించిన వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండలంలోని గొల్లవిల్లిలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి మంత్రి విశ్వరూప్ శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించటంలో సేవావజ్ర ఒకరు, సేవారత్న ఐదుగురు, సేవామిత్రలుగా 324 మంది ఎంపిక కావడంతో వారిని దుశ్శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాలు, ప్రభుత్వం అందించిన నగదును అందించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ వలంటీర్ సేవలను గుర్తించి సీఎం జగన్ సేవావజ్రగా ఎంపికైన వారికి రూ.45,000, సేవరత్నలకు రూ.30,000, సేవామిత్రలకు రూ.15,000 నగదును అందిస్తున్నారన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో దేశంలో ఎక్కడా లేని సేవలు మన రాష్ట్రంలో వలంటీర్లు అందిచారని వివరించారు. మన రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థను చూసి తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ, జనసేనలు మొదటి నుంచి వలంటీర్ వ్యవస్థపై విషం చిమ్ముతున్నాయని, వలంటీర్లు అవి లెక్క చేయకుండా తమదైన శైలిలో సేవలందిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 79 లక్షల మందికి డ్వాక్రా రుణమాఫీ చేసి, 66 లక్షల మందికి పింఛన్ అందిస్తున్న ఘనత జగనన్నదేనన్నారు. రాన్నున్న రెండు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి వలంటీర్ వారి పరిధిలో సీఎం జగన్ చేసిన మంచిని ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, సర్పంచ్‌లు జొన్నాడ శ్రీదుర్గ, కడిమి చిన్నవరాజు, యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు పెట్టా అప్పారావు, కాట్రు ధనలక్ష్మి, వంగా గిరిజాకుమారి, కొంకి ఏడుకొండలు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, వైఎస్సార్ హార్టికల్చర్ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, తుని నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ చప్పిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



గొల్లవిల్లిలో సేవావజ్ర అవార్డుకు ఎంపికైన వలంటీర్‌ను సత్కరిస్తున్న మంత్రి విశ్వరూప్

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



ఎ.వేమవరంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఎ.వేమవరంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి విశ్వరూప్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరిరామ్‌గోపాల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, చెట్ల రామారావు, దొంగ చిన్న, దంగేటి రుద్ర తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవాలు

తాళ్లరేవు: కోరంగిలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీరుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకూ ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి ఫణీంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి శేషాచార్యులు నేతృత్వంలో 20వ తేదీ మంగళవారం రాత్రి ఏడు గంటలకు స్వామివారి కల్యాణం, 22న సదస్యం, 24న శ్రీచక్ర స్నానం, 25న పుష్పోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ నెల 21 నుంచి ఇంటర్వ్యూలు

యానాం: ఎన్‌యూఎల్‌ఎం పథకం కింద అర్బన్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా వ్యక్తిగత వ్యాపారం చేసుకోవడానికి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కె.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో ఆర్‌ఏఓ, బ్యాంకుల మేనేజర్ సమక్షంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. కావున అభ్యర్థులంతా సంబంధిత పత్రాలతో హాజరుకావాలని కోరారు.

మహిళాభివృద్ధికి పెద్దపీట



పేరాయి చెరువులో తాగునీటి పథకానికి శిలా ఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- పేరాయి చెరువులో తాగునీటి పథకానికి భూమి పూజ

ఐ.పోలవరం: ప్రభుత్వం మహిళల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. కేశనకుర్రు పంచాయతీ పరిధి అరుంధతీనగర్ పేరాయి చెరువులో జలజీవన్ మిషన్ ద్వారా రూ.50 లక్షలతో నిర్మించిన తాగునీటి పథకానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే మరోవైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా జలజీవన్ మిషన్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి మంచి నీటి పథకాలు ప్రారంభించామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు అడుగులు వేయాలనే లక్ష్యంతో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరిటే నేరుగా వారి ఖాతాలకే జమ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోర్త రాణి మిరియాం జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజు, వైస్ ఎంపీపీ బాబ్జిరాజు, సర్పంచ్ బీర సత్యకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నమరాజు వెంకటపతిరాజు, ఢిల్లీ నారాయణ, ఇందుకూరి రంగరాజు, మోకా రవికుమార్, పెన్మత్స వాసురాజు, కాశే రాజబాబు, విత్తనాల శ్రీను, సుంకర నాగబాబు ఏలూరి ఆదినారాయణ పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

తాళ్లరేవు: మండలంలోని పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవు జాతీయ రహదారి చెంతన సీతారామచంద్రస్వామి ఆలయం చెంతన నిర్మించిన శ్రీఅభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నాలుగు రోజుల గణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, జలాధివాసం, క్షీరాధివాసం, ధాన్యాధివాసం, దేవతా హోమం తదితర పూజలు నిర్వహించారు. చివరిరోజైన శనివారం ఉదయం 11.38 నిమిషాలకు అభిజిత్ లగ్నంలో స్వామివారి దివ్య ప్రతిష్ఠ చేశారు. అనంతరం భక్తులచే పూర్ణాహుతి, దివ్య దృష్టి, పూర్ణ దృష్టి ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న సమారాధన చేశారు. పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టూరి చలపతి, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, యడ్ల కుటుంబరావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.



సుంకటరేవులో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి

అల్లవరం: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు ఎన్నికల సిబ్బందికి సహకరించాలని ఎస్‌ఐ హరీష్‌కుమార్ అన్నారు. సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన ఎంట్రుకోనలో శనివారం ఎన్నికల నిర్వహణపై సచివాలయం వద్ద వివిధ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటు నమోదుచేసుకుని చైతన్యంతో ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

అల్లవరం: ఎంట్రుకోన సచివాలయాన్ని ఆనుకుని వేములమ్మ అమ్మవారి చెరువు వద్ద జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ.9.60 లక్షల నిధులతో చేపట్టిన పూడికతీత పనులను ఎంపీడీఓ కృష్ణమోహన్ శనివారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓని సర్పంచ్ శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీటి సరఫరా

కొత్తపేట: ప్రస్తుత రబీ సీజన్‌లో ప్రతి చానల్ శివారు ఎకరాకూ సమృద్ధిగా సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామని ఇరిగేషన్ ఎస్‌ఈ జి.శ్రీనివాసరావు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో ముఖ్యంగా వాడపాలెం లాకుపైన చానల్స్ ద్వారా సాగునీటి ఇబ్బంది తలెత్తే పరిస్థితిని స్థానిక రైతు సంఘం నాయకులు, రైతులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జగ్గిరెడ్డి వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖ ఎస్‌ఈతో సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సాగునీరు పరిస్థితిని పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ మేరకు శనివారం ఎస్‌ఈ శ్రీనివాసరావు నియోజకవర్గంలో బొబ్బర్లంక నుంచి ప్రధాన పంట కాలువలపై లాకుల వద్ద నీటి మట్టంతో పాటు కొత్తపేట మండలం పలివెల, వాడపాలెం లాకుల వద్ద సాగునీరు పరిస్థితి, నీటి మట్టం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో రైతుల తరఫున ఎంపీపీ మార్గన గంగాధరరావు, రైతు సంఘం అధ్యక్షుడు పెదపూడి బాపిరాజు, పలివెల, వాడపాలెం ఓల్డ్, న్యూ చానల్స్ ద్వారా సాగునీటి కొరతను వివరించారు. 24 గంటల వంతును 48 గంటలకు పెంచి, 7.5 అడుగుల నీటి మట్టం అమలు చేయాలని కోరారు. ఎక్కడా వరి పంటకు సాగునీరు ఇబ్బంది తలెత్తకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ చర్యలు తీసుకోవాలని కింది స్థాయి అధికారులు, సిబ్బందికి ఎస్‌ఈ సూచించారు.



పలివెల లాకుల వద్ద అధికారులతో సమీక్షిస్తున్న ఇరిగేషన్ ఎస్‌ఈ శ్రీనివాసరావు

నేడు వంతుల వారీగా సాగునీరు

అంబాజీపేట: ముక్కామల లాకులపై ఉన్న పంట భూములకు ఆదివారం నుంచి సోమవారం వరకు 24 గంటల పాటు వంతుల వారీగా సాగునీరు పంపిణీ చేయనున్నట్లు ఇరిగేషన్ శాఖ ఏఈ వి.నవీన్ కుమార్ తెలిపారు. మోడేకుర్రు, నేదునూరు, ముక్కామల, పుల్లేటికుర్రు, ఇరుసుమండ తదితర గ్రామాల రైతులు పంట బోదెలను బాగు చేసుకుని సాగునీరు భూములకు అందేలా చూసుకోవాలని ఏఈ కోరారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం



బద్రి బాబ్జి



సంసాని బులినాని



బొంతు గోవిందశెట్టి



కొనుకు బాపూజీ

ఉప్పలగుప్తం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ కమిటీని పార్టీ అధిష్టానం శనివారం నియమించింది. అధ్యక్షుడిగా బద్రి వెంకట వేమన యోగేశ్వరరావు(బాబ్జి), ఉపాధ్యక్షులుగా పెట్టా అప్పారావు, పడాల మాచరరావు, ప్రధాన కార్యదర్శులుగా పినిపే జయరాజు, అంగాని శ్రీను, జంపన సత్యానారాయణ, కార్యదర్శులుగా శీలం సూరిబాబు, కోరుకొండ కిరణ్, చిక్కం నాగబాబు, బళ్ల వీర వెంకట సత్యనారాయణ, బడుగు గణేష్, ట్రెజరర్ వరసాల వెంకటలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నిమ్మకాయల కోటేశ్వరరావు, నిమ్మకాయల దుర్గారావులు నియమితులయ్యారు.

పట్టణ పార్టీ అధ్యక్షుడిగా బులినాని

అమలాపురం టౌన్: అమలాపురం పట్టణ వైఎస్సార్ సీపీ కమిటీని పార్టీ అధిష్టానం నియమించింది. పట్టణ పార్టీ అధ్యక్షుడిగా సంసాని వెంకట చంద్రశేఖర్(బులినాని) నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా కల్వకొలను ఉమా వీర, పాలమూరి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శులుగా సుంకర వీర వెంకట సుబ్రామ్ కుమార్, మద్దింశెట్టి ప్రసాద్, విత్తనాల సత్యమూర్తి, కార్యదర్శులుగా నడింపల్లి శ్రీనివాసరాజు, మంతి బాల ఉమ మహేష్, ఉప్పాడ సుబ్బారావు, ఆశపు రవిశంకర్, పాలెపు చినగంగరాజు, కోశాధికారిగా సింగంశెట్టి నాగ వెంకట సదా, కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చదలవాడ రాజారావు, ఇలకోటి రాంబాబు, చవటపల్లి ఏడుకొండలు, గుత్తుల వెంకటేశ్వరరావు, నూతనపాటి వివేకబాబు, కుడుపూడి శ్రీనివాస్, ఆకుమర్తి సత్యనారాయణ, రేబాక దైవ దీవెన, రాముడు రూప తదితరులు నియమితులయ్యారు.

అమలాపురం మండలంలో...

అమలాపురం రూరల్: వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా బొంతు గోవిందశెట్టి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం తాడేపల్లిలోని పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మండల పార్టీ ఉపాధ్యక్షులుగా కాట్రు చంద్రమోహన్, సుధాగణపతి, జనరల్ సెక్రటరీలుగా ములపర్తి శ్రీనివాసరావు, ఎంవీఎస్ మూర్తి, మామిళ్లపల్లి ఫణీంద్ర, కార్యదర్శులుగా గోసంగి శ్రీనివాస్, కాలెపు నాగ శ్రీనివాస్, క్రాప రాంబాబు, వీఎస్ సూర్యనారాయణరాజు, దూనబోయిన రవికుమార్, కోశాధికారిగా రాజులపూడి భాస్కరావు, మండల కమిటీ సభ్యులుగా ఉర్రింక నారాయణరావు, ధర్మడి ఏడుకొండలు, ముత్యాల నాగమణి, దాసరి అరుణ, నాగబత్తుల ఏడుకొండలు తదితరులు నియమితులయ్యారు.

అల్లవరం మండల అధ్యక్షుడిగా బాపూజీ

అల్లవరం: వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనుకు బాపూజీని నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం తాడేపల్లి పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మండల పార్టీ ఉపాధ్యక్షులుగా చెదళ్ల వాసుదేవుడు, కుడుపూడి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులుగా వాసంశెట్టి నరసింహరావు, నడింపల్లి నాగబాబు, కొపనాతి వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా ఈటీ శ్రీరామచంద్రమూర్తి, కొల్లు వెంకటేశ్వరరావు, యాళ్ల శ్రీనివాస్, మధుర కుమారస్వామి, బళ్ల శివప్రసాద్, కోశాధికారిగా దేవరపల్లి నరేష్, మరో 16 మందిని కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వికసిత్ భారత్ కార్యక్రమం

అమలాపురం రూరల్: అమలాపురం మున్సిపాలిటీలోని 2, 3, 5, 6 వార్డుల్లో వికసిత్ భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలు దేశం నలుమూలలకు చేరాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి నాగ సుధా కొండ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, బొర్రా వెంకటేశ్వరావు, పిండి రాజా తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేషగిరిరావు

అల్లవరం: ఈ నెల 19న గుడ్డివానిచింత వద్ద సత్యకస్తూరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అన్నారు. అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు శనివారం సమావేశమయ్యారు. వలంటీర్లకు వందనం కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి వలంటీర్లు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి గంగాచలం, కార్యదర్శులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

మామిడికుదురు: పాశర్లపూడిబాడవలో నూతనంగా నిర్మించిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శనివారం పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, వేద పారాయణ, అగ్ని ప్రతిష్ఠాపన, సర్వదేవతాహోమాలు తదితర పూజలను ఘనంగా జరిపించారు. పెదపట్నంలంకలో నూతనంగా నిర్మించిన భద్రకాళీ సమేత బాల వీరభద్రేశ్వరస్వామి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శిరిగినీడి గోపీనాథ్, హేమజ్యోతి దంపతుల ఆధ్వర్యంలో గ్రామ ప్రదక్షిణతో పాటు పలు ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్‌బీఐ సేవలపై కళాజాత

అయినవిల్లి: ఎస్‌బీఐ ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న సేవలపై చింతనలంకలో విభూతి బ్రదర్స్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కళాజాత ద్వారా చైతన్యం కల్పించారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా, అటల్ పింఛన్ యోజన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకం మొదలగు వాటిపై అవగాహన కల్పించారు.

రైల్వే లైన్‌తో చిందాడ మడుగుకు ముప్పు



సమావేశంలో మాట్లాడుతున్న కామాక్షి పీఠాధిపతి కామేష్ మహర్షి

అమలాపురం రూరల్: సప్త ఋషుల పేర్లతో ఏడు పాయలుగా విరాజిల్లుతున్న చిందాడ మడుగు రైల్వే లైన్‌తో మరుగున పడే ప్రమాదముందని అమలాపురం కామాక్షీ పీఠాధిపతి కామేష్ మహర్షి ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురంలో మడుగు పరిస్థితిపై కమిటీ సభ్యుడు, న్యాయవాది కూచిమంచి శశిధర్‌తో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోళ్లపాలెం, కామనగరువు, చెందాడ గరువు ప్రదేశంలో అతి పురాతనమైన అమలేశ్వర స్వామి దేవస్థానముందని, అందుకే పట్టణానికి అమలాపురం అన్న పేరు వచ్చిందన్నారు. స్వామికి సంబంధించిన అతి పురాతనమైన ప్రాశస్త్యమైన పుష్కరాల స్నాన ఘట్టం చిందాడమడుగులో ఉందన్నారు. సుమారు 14 ఎకరాల మడుగును ప్రజాప్రతినిధులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ట్యాంక్ కట్టేందుకు 10 ఎకరాలు తీసుకున్నారని, మిగిలింది రైల్వే లైన్‌తో కనుమరుగయ్యే ప్రమాదముందన్నారు.

అలరించిన వేణు గానం



గానాలాపన చేస్తున్న సుబ్రహ్మణ్య శర్మ

అమలాపురం రూరల్: మండలంలోని ఇందుపల్లిలో జరుగుతున్న నవమ వార్షిక మాస దీక్ష సూర్యారాధనలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన విద్వాంసులతో జరుగుతున్న కచేరి కార్యక్రమాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున కళాభిమానులు తరలివస్తున్నారు. శనివారం ప్రముఖ విద్వాంసులు భైరవభట్ల సుబ్రహ్మణ్యశర్మ ఇచ్చిన వేణు గాన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఆయనకు ప్రముఖ వయొలిన్ విద్వాంసులు పాలపర్తి ఆంజనేయ శాస్త్రి, కాపవరపు సుబ్బారావు మృదంగం, వాయిద్య సహకారం అందించారు. మార్చి 9వ తేదీ వరకూ రోజూ జరిగే సంగీత కచేరి కార్యక్రమాలను వీక్షించేందుకు సంగీత ప్రియులు తరలి రావాలని యాగ నిర్వాహకులు గొర్తి గోపాలకృష్ణ కోరారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఏర్పాటు

మలికిపురం: స్థానిక యూనియన్ బ్యాంకులో శనివారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని బ్యాంకు ఆర్డీవో నీలేష్ ప్రారంభించారు. రిజర్వ్ బ్యాంకు డిపాజిటర్ ఎడ్యుకేషన్, ఎవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంకు సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌పరేషన్ సంస్థ ద్వారా పై కేంద్రాన్ని నెలకొల్పినట్టు ఆయన చెప్పారు. బ్యాంకు అందించే పొదుపు రుణ పథకాలు, బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు సిబ్బంది రాజబాబు, ఇమ్మానియేలు, అరుణ పాల్గొన్నారు.

పి.గన్నవరంలో..

పి.గన్నవరం: బ్యాంకులు అందించే పొదుపు, రుణ, బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజరు వెంకటనరసింహ పేర్కొన్నారు. పి.గన్నవరంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. రిజర్వ్ బ్యాంకు డిపాజిట్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంకు సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్సఫర్మేషన్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను పలు మండలాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైంలు ఎక్కువగా జరుగుతున్నందున వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ లావాదేవీలను చేసుకోవాలని సూచించారు. కౌన్సిలర్ మణికంఠ, ప్రసాద్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బాలాజీ సన్నిధిలో జస్టిస్ మల్లికార్జునరావు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామిని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మల్లికార్జునరావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ, భూ సమేత బాలబాలాజీ స్వామి దర్శన అనంతరం అర్చకులు శేషవస్త్రంతో వేదాశీర్వచనం అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామి వారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆలయ ఈఓ గ్రంధి మాధవి, ట్రస్టు బోర్డు సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్, కొమ్ముల సూరిబాబు, ఉప ప్రధానార్చకులు మద్దాలి తిరుమలశింగరాచార్యులు, నగరం ఎస్సై పి.సురేష్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.